నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

శుక్రవారం 6 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 6, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES


..మధ్యపేజీలో

## స్వపరిపాలన..
# సరికొత్త ప్రగతి



- స్వరాష్ట్రంలో మారిన కోరుట్ల నియోజకవర్గ రూపురేఖలు
- విద్య, వైద్యంలో గణనీయమైన మార్పులు
- ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కృషితో నిధుల వరద
- రూ.వందలాది కోట్లతో అభివృద్ధి పనులు
- ప్రభుత్వ పథకాల అమలులోనూ ముందంజ
- రెండు పట్టణాల్లో ప్రగతి పరుగులు
- ఆనందంలో సబ్బండవర్గాలు

జంట పట్టణాలతో విలసిల్లుతూ, సేద్యఖిల్లాగా పేరుగాంచిన కోరుట్ల నియోజకవర్గం ప్రగతి పథంలో పయనిస్తున్నది. సమైక్య పాలనలో అభివృద్ధికి ఆమడదూరంలో మగ్గిన ఈ ప్రాంతం, స్వరాష్ట్రంలో, జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత అన్నింటా దూసుకెళ్తున్నది. విద్య, వైద్యంలో రెట్టించిన పురోగతి సాధించడంతోపాటు కోరుట్ల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుతో పాలన చేరువైంది. పేదలకు అద్దాల్లాంటి రహదారులు, పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, గడపగడపకూ స్వచ్ఛమైన జలం ఇలా.. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కృషితో ఇంటింటికీ సంక్షేమ ఫలం.. వందలాది కోట్లతో కండ్ల ముందే అభివృద్ధి జరుగుతున్నది. రాష్ట్రంలోనే అత్యధిక ఆసరా పింఛన్లు, సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద లబ్ధిపొందుతున్న ప్రాంతాల్లో ముందజంలో నిలిచి, సబ్బండవర్గాల్లో సంతోషాన్ని నింపుతున్న నియోజకవర్గంపై 'నమస్తే' ప్రత్యేక కథనమిది. **- మెట్‌పల్లి, అక్టోబర్5**



కోరుట్ల: మినీ స్టేడియంలో బహిరంగ సభ కోసం చేస్తున్న ఏర్పాట్లు

# నేడే హరీశ్‌రావు రాక

- కోరుట్లలో అమాత్యుడి పర్యటన
- అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు
- సర్వం సిద్ధం చేసిన యంత్రాంగం
- రెండూ చోట్లా బహిరంగసభలకు హాజరు

.. IVలో

## సకల వసతుల
# కోరుట్ల దవాఖాన

వైద్యానికి భరోసా.. పేదలకు బాసట

- కార్పొరేట్‌కు దీటుగా సౌకర్యాలు • వందపడకల వైద్యశాల రెడీ
- రూ.16.80కోట్ల వ్యయంతో వంద పడకలతో నిర్మాణం పూర్తి
- ప్రారంభోత్సవానికి ముస్తాబు • 6న మంత్రి హరీశ్‌రావు చేతులమీదుగా ఆరంభం • ముంగిట్లోకి రానున్న అత్యాధునిక వైద్య సేవలు

..మధ్యపేజీలో


